


# కాలానికి బందీలు

కేశవులుకు ఉరిశిక్ష తప్పదనుకున్నారు, అమ్మణ్ణి హత్యచేసి ధైర్యంగా పోలీసుల చేతికి చిక్కిన తర్వాత. అసలు పోలీసులు కేశవులును వెన్నాడిందిఒకందుకు. పట్ట పగలే వాడు ఓ బాంకులో వెయ్యి రూపాయలు దొంగిలించి పారిపోతుంటే పోలీసులకు పనిపడింది. తర్వాత అతన్ని దొంగగా పట్టుకునే దానికన్నా హంతకుడుగా పట్టుకున్నారు.

పోలీసుల వెంట వెళ్తూ కేశవులు ఓమారు వెనక్కు తిరిగి, నేలమీద నెత్తుట్లో తెప్పలా తేలుతున్న అమ్మడి దేహాన్నిచూచి, తుప్పున ఉమ్మి, 'మీలాంటి ఆడోళ్ల కింతే కావాలి!' అనుకున్నాడు. మరెవరికోసమో చూచాడు. అతను అగుపించలేదు. "చదువుకున్నాడెందుకూ? ఒకేళ దానికి లేకపోతే, పిడికి బుద్ధిఉండక్కర్లా? పదండి!" అని ముందుకు సాగాడు కేశవులు.

చాలామంది కేశవులును రౌడీ అనీ, దొంగ అనీ అనుకుంటారు. కాని కేశవు లెన్నడూ రౌడీగా తిరిగి గానీ, దొంగతనంచేసిగానీ ఎరగడు. ఆ పేరు వాడికెలా వచ్చిందో ఆశ్చర్యమే! అటువంటి వాడు ఈనాడు నిజంగానే దొంగగా మారాడు. పైగా హంతకుడయ్యాడు. దేనికీ కారణం లేకుండా ఉండదు, మరి!

అమ్మడు కేశవులు అక్క కూతురు. మొదటి నుండీ అమ్మడంటే కేశవులుకు ప్రాణం. అమ్మడికి చదువబ్బి, స్వయంకృషిమీదనే మెట్రిక్ పూర్తి చేసింది. కేశవులుకు అటువంటి అదృష్టం కలగలేదు. వీధులు పట్టుకు తిరగడం తప్ప వాడికి మరొక పని ఉండేది కాదు.

అమ్మడు ఎప్పుడన్నా "చదువుకోరాదా, బావా, ఊరికే తిరగకపోతే?" అంటే—"నువ్వు చదువుకున్నావు. నాకు అంతే చాలు. నీకింకా చదువుకోవాలని ఉంటే చెప్పు, చదివిస్తా" అనేవాడు. పెరిగి పెద్దయిన తర్వాత, మనసు వికసించనారంభించిన నాటినుండీ అమ్మడు, కేశవుల

రు. 20,000 ల
రొక్క బహుమతులు!

కోలినోస్ చిరునవ్వుల 'రాజా రాణీ'లు
56 బహుమతులు!
రు 2,500 లు కోలినోస్ చిరునవ్వుల రాజాకు
రు 2,500 లు కోలినోస్ చిరునవ్వుల రాణికి
రు 1,000 లు యువరాజుకు
రు 1,000 లు యువరాజ్ఞికి
రు 250 ల చొ॥న 26 రాకుమారులకు
రు 250 ల చొ॥న 26 రాకుమార్తెలకు

ప్రవేశ రుసుము లేదు-వయోపరిమితి లేదు

మీ డీలరు వద్దనుండి అచ్చువేసిన ప్రవేశ పత్రం పుచ్చుకోండి. పూర్తి చేయండి. దానిని మెరుగులు దిద్దని మీ చిరునవ్వుల ముఖము ఫొటో కలిపిన సైజు 3½" x 2½"తో సహా "కోలినోస్ చిరునవ్వుల రాజా రాణీలు". పోస్టు బ్యాగ్ నెం. 10030, బొంబాయి-1కు పంపండి. కోలినోస్ డెంటల్ క్రీమ్, (సూపర్ వైట్ లేదా క్లోరోఫిల్) ఒక జయింట్ సైజు ఖాళీ కార్టను లేదా ఒక కింగ్ సైజు కార్టను లేదా రెండు పెద్ద సైజు కార్టనులు పంపండి.

త్వరపడండి-
మీ చిరునవ్వు
బహుమతిని
పొందవచ్చు
●
నేడే మీ డీలరువద్దనుండి
ప్రవేశ పత్రం
పొందండి

ఆఖరు తేది:
ఫిబ్రవరి 15, 1965

మధురమైన చిరునవ్వులు... కోలినోస్ చిరునవ్వులు

ఆహా కోలినోస్... Kolynos

MP/GM/K 7 TEL

# కాలానికి బందీలు

అని ఇద్దరు ఉన్నా రనడానికి వీలు ఉండేదికాదు. ఇద్దరూ ఒకటే. అమ్మడే కేశవులు; కేశవులే అమ్మడు. అలాటివి వాళ్ల ప్రేమా, అనురాగమూ.

తన పంచప్రాణాలైన అమ్మణ్ణి హత్యచేశాడు కేశవులు. అదే వింత మరి!

అమ్మడు తెలివిగలది. చదువు బాగా అబ్బింది. అక్కడక్కడా పాఠాలు చెప్పుకుంటూ నెలకో డబ్బయి రూపాయల వరకూ సంపాదించుకుంటూంది. సంసారాన్ని— తన తల్లిని, బావ— పోషిస్తూ, అందులోనే కొంత దాచుకుంటూంది, పైకి చదువుకోవాలనే ఉద్దేశంతో. కాని బావకు చదువురాదనే దిగులూ, అతన్ని లోకం రౌడీ, దొంగ అంటూఉంటే వినలేకపోవడం, అమ్మణ్ణి బాధించ సాగాయి.

ఒక రోజు ఉన్న ఇంటిని మార్చి, తక్కువ బాడుగకు మరో ఇంటిని తీసుకుంది అమ్మడు. కేశవులు కూడా సహాయపడ్డాడు సామాన్లు మార్చటంలో. వాడు స్ఫురద్రూపి. తెలివిగల వాడు. అయినా చదువు లేదు. 'మనిషికి విద్యా జ్ఞానం లేకపోతే పరిమళంలేని పుష్పమేగదా?' అనుకుని బాధపడింది అమ్మడు. అన్నిటికంటే— బావ రౌడీ, దొంగ అయ్యాడన్నది మరీ కలతపెట్ట సాగింది.

"నిన్ను లోకం రౌడీ, దొంగ అంటుంటే నేను వినలేను, బావా! ఆ పనులు మానెయ్యరాదూ?" అంది అమ్మడు.

అద్దంలో అమ్మడి ప్రతిబింబాన్ని చూచి మురిసిపోతున్న కేశవులు అమ్మణ్ణి దగ్గరికి తీసుకుని ముఖంలో ముఖంపెట్టి, "అమ్మడూ, ఒక్కమాట చెబుతాను, వింటావా? నే నెవరు? నువ్వుగదూ? అలాగే నువ్వెవరు? నేనేగదూ? నేనే అయిన నీ మీద ఒట్టేసి చెబుతున్నాను. నేను రౌడీని కాను, దొంగనూ కాను. నే నెవరినీ కొట్ట లేదు; ఎక్కడా దొంగతనం చెయ్యలేదు. నాకా పేర్లెలా వచ్చాయో నాకే తెలియదు. ఆఁ. ఒక సాములోరు చెప్పాడే, మనం కాలానికి బందీల మట! అంటే అర్థం ఏమిటి?" అని అడిగాడు.

"నా బంగారు బావా, కాలానికి బందీలంటే— మానవులేమీ చెయ్యలేరు. మానవులను నడిపించే శక్తి మరొకటుంది. అదే కాలం. ఆ కాలానికి మనం బందీలమన్నమాట!" అని కేశవులు హృదయంలో చేరిపోయింది అమ్మడు.

కేశవులు బోనులో నిలబడి, వకీలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పేముందు ఒక మారు అమ్మడు చెప్పిన మాటలు మననం చేసుకుని, 'అయితే నిన్ను పొడవడం నా పని కాదంటావా, అమ్మడూ? అది నువ్వు చెప్పినకాలం చేసినవా? ఆఁ. ఇప్పుడర్థమయింది కాలం అంటే ఏమిటో'

కుమారి నాగరత్నం

అనుకుని, తన దైన్యాన్నంతా ఒప్పుకుని తుడిచి వేసుకున్నాడు.

"అమ్మడేమవుతుందోయ్, నీకు?" అని అడిగాడు వకీలు.

"నా మరదలండీ. అక్క కూతురు."

"అయితే ఎందుకు పొడిచావు?"

"అదంతా మీ కనవసరం. నేను పొడిచాను. చెబుతున్నాగా, పొడిచానని? నన్ను ఉరితియ్యండి. కండకు కండ పీకి కాకులకూ, గద్దలకూ వెయ్యండి. కాలంనాచేత అమ్మణ్ణిపొడిపించింది; పొడిచాను."

వకీలు కోర్టులో అడిగిన ప్రశ్నలకు కేశవులు చెప్పిన సమాధానం వాడికి ఉరిశిక్ష వేయించింది. కేశవులు ఆ విషయాన్ని లెక్కపెట్టలేదు. 'అది కూడా కాలం చేసే పనే కాబోలు. అమ్మడు చెప్పినట్లు—కాదు కాదు—ఆ సాములోరు చెప్పినట్లు అందరూ కాలానికి బందీలే' అనుకున్నాడు.

అమ్మణ్ణి కేశవులు ఎన్ని పోట్లు పొడిచాడో లెక్కలేదు. అయినా అమ్మడు వెంటనే చావలేదు. ఎందుకో బతికి ఉంది. ఆస్పత్రికి చేర్పించిన తర్వాత డాక్టర్లు పెదవి విరిచారు, ఆట్టేసేపు బతకదని. మరణ వాఙ్మూలం తీసుకోవటానికి మేజిస్ట్రేటు వచ్చాడు.

అతన్ని చూచి పైకెగిసి పోతున్న తన ప్రాణాలను బలవంతంగా ఆపిపట్టి, "కేశవులు బావను, ప్రభాకర్రావుగారిని చూడాలనుంది" అంది.

వెంటనే లెక్చరరుగా పనిచేస్తున్న ప్రభాకర్రావు కోసం పోలీసు పరిగెత్తాడు కాలేజికి. ఓ అరగంట లోపల జైలునుండి కేశవులు, కాలేజినుండి ప్రభాకర్రావు వచ్చారు. కేశవులురక్తసిక్తమై ఉన్న అమ్మడి దేహాన్ని చూచి భోరుమంటూ, "నన్నునేనేచంపుకున్నాను, అమ్మడూ!" అని విలవిల్లాడిపోయాడు.

అమ్మడు పలచగా నవ్వింది. "ప్రాణాలు పోయే లోపల నేను జాస్తిగా మాట్లాడలేను, బావా. నీవు ఊహించిన పాపం నా కేమీ తెలియదు" అని ప్రభాకర్రావువైపు చూచింది. ప్రభాకర్రావు, నేరం చేసినట్లు వంచినతలఎత్తలేదు.

"చెప్పండి, నాకేపాపం తెలియదని. చదువుకున్నవారు, మీకామాత్రం ధైర్యం లేదా?" అంది అమ్మడు.

ప్రభాకర్రావు ఆత్మ ఒక్కసారి ప్రబోధితమయింది. మెల్లగా తలెత్తిచూచి, "అవును, అమ్మడూ. నీతప్పేమీలేదు. నేనే తొందరపడ్డాను. చదువుకున్న మూర్ఖుణ్ణయ్యాను" అని, మళ్ళీ తల దించుకున్నాడు.

"సంతోషించావా, బావా? ప్రభాకర్రావుగారిని నేను గురుతుల్యులుగా చూచుకున్నాను. నేను ఒంటరిగా ఉన్న సమయంలో వారు వచ్చారు. నా అందం వారి మనసును రెచ్చగొట్టింది. నేను అందగత్తెగా పుట్టడమే నా తప్పు. మీ పక్క ఇంట్లో ఉండటంమరొక తప్పు...అంతే..."

అంతే. మళ్ళీ అమ్మడు పలకలేదు.

కేశవులుకు ఉరిశిక్ష వేశారని తెలిసి, దాన్ని తప్పించడానికి ప్రయత్నించాడు ప్రభాకర్రావు. కేసు హైకోర్టుకు వెళ్ళింది. అతనికోసం ప్రభాకర్రావు తన జీవితంలో ప్రథమంగా బోనులోకి ఎక్కాడు.

"నేను కాలేజి విద్యార్థులను మహాబలిపురం ఎక్స్‌కర్షన్ తీసుకువెళ్ళి తిరిగి వచ్చేసరికి మా ఇంట్లో మా అమ్మకు సపర్యలు చేస్తూ అమ్మడు అగుపించింది. ఓ పదిహేను రోజులక్రితం వాళ్ళు మా పక్కఇంట్లో బాడుగకు చేరారట. మా అమ్మద్వారా అమ్మడు చాలా మంచిదని విన్నాను. అభివృద్ధిలోకి తీసుకురావాలని ప్రయత్నించాను. మా అమ్మను నేను లేని సమయంలో కాపాడిందనే అభిమానం నన్ను చాలా ముందుకు తీసుకువెళ్ళింది. అమ్మణ్ణి కాలేజిలో చేర్పించి పైకి తీసుకువద్దామని ఆశించాను. మా స్నేహం అభివృద్ధి అయింది. ఒక రోజు అమ్మడి ఫోటో తీశాను. అందుకు మా బావ కోప్పడతాడంది. అప్పుడు కేశవులెవరో నాకు తెలియదు. ఆ సాయంత్రం ఫోటో ఎన్లార్జిమెంట్లు చేత పట్టుకుని ఇంటికి వస్తూ, అమ్మడికొక ఫోటో ఇద్దామని అమ్మడి ఇంట్లో అడుగుపెట్టాను. అమ్మడు ఒక్కతేచాపమీదకూర్చుని, తల దువ్వుకుంటూంది. అమ్మడి అందం నన్ను కామోద్రిక్తుడుగాచేసింది. ఎప్పుడూ నేనంతబలహీనుణ్ణయిపోలేదు. ఇంట్లో అమ్మడి తల్లి లేదు. అమ్మడు ఒక్కతే ఉంది."

ఏదో ఆవేశం పొంగి వచ్చింది ప్రభాకర్రావుకు. కాస్సేపు ఆగి మళ్ళీ చెప్పుకుపోసాగాడు.

"నన్ను చూచి భయపడింది అమ్మడు. ఫోటో అందివ్వబోయి, అమ్మణ్ణి.... అమ్మణ్ణి నా హృదయానికి హత్తుకున్నాను. అదే సమయంలో ....అదే సమయంలో కేశవులు తన మరదలు చదువుకోసం డబ్బు దొంగిలించి తీసుకువస్తూ, ఇంట్లో అడుగుపెట్టి, మమ్మల్ని చూచాడు. అమ్మడూ, కేశవులూ ఇద్దరే. అయినా వాళ్ళిద్దరూ ఒకటే. మరుక్షణంలో ఏం జరిగిందో నాకే తెలియదు. నేను వీధిలో పడిఉన్నాను. అమ్మడు నెత్తుట్లో తేలియాడుతూంది. తన మనసు తనను మోసగించిందనే ఆవేశంతో—నావల్ల కలిగిందా ఆవేశం—కేశవులు అలా చేశాడు. సామాన్య మానవుడెవడైనా అలాగే చేస్తాడు. ఇంతకంటే నేనేమీ చెప్పదలుచుకోలేదు", అన్నాడు ప్రభాకర్రావు.

ప్రభాకర్రావు చెప్పినదల్లా దీక్షగా విన్న జడ్జి ఏదో వ్రాసుకున్నాడు. ఆనాటికి కోర్టు కార్యక్రమం ముగిసిపోయింది.

వారం రోజుల తర్వాత పత్రికల్లో కేశవులుకు ఉరిశిక్ష తప్పిందనీ, బాంకులో డబ్బు దొంగిలించినందుకు, ఆవేశంలో అమ్మణ్ణి పొడిచినందుకు మూడేళ్ళు ఖైదులో వేశారనీ ఒక వార్త ప్రకటించబడింది. అంతవరకు హైదరాబాదు నుండి కదలలేదు ప్రభాకర్రావు.


స్వస్థలం చేరుకుని ఇంట్లో అడుగుపెడుతూనే తల్లి పాదాలమీద పడి, "నన్ను క్షమించమ్మా!" అన్నాడు కన్నీరు కారుస్తూ.

ఆమె కొడుకును కనికరించింది.

"లే, నాయనా. కాలానికి బందీలు కానివాళ్లెవరు?" అంది.

తల్లి పాదాలు పట్టుకుని భోరున ఏడ్చాడు ప్రభాకర్రావు, అమ్మడి ప్రాణాలు హరించినందుకు. ★

నేరానికి కర్త ఎవరైనా, కారణం తానని తెలిస్తే, మరొక వ్యక్తి బాధ పడటం సహింపడు సహృదయుడైన వ్యక్తి. శారీరకంగా శిక్ష పొందటంకన్నా మానసికంగా అనుభవించటం మహాకష్టం. పశ్చాత్తాపం అగ్ని. కానీ, అది దహించదు. పునీతం చేస్తుంది.



"మీ వంటలో కారం మరీ అంత ఎక్కువగా వేస్తున్నారేమిటండీ?"
"వారంరోజులుగా వేస్తున్నా చుట్టాలు తిరుగుముఖం పట్టలేదమ్మా."

చిత్రం—ఎమ్. రామరత్నం (మద్రాసు-7)